## 35

# హిజ్కియా రోగము

## (యెషయా 38)

ఇంతకుముందే పేర్కొనబడినట్లు 38 మరియు 39 అధ్యాయాల్లో ఉన్న సంఘటనలు సమకాలీనంగా సంభవించే ఉంటాయి. లేదా 36 మరియు 37 అధ్యాయాల్లో ప్రస్తావించబడిన విషయాలకంటే ముందుగానే జరిగివుంటాయి. Edward J. Young గారు యిలా అంటున్నారు, "ఇది మరియు తర్వాతి అధ్యాయాలు తర్వాత జరిగిన ప్రవచనాలకు ఉపోద్ఘాతంగా సహకరిస్తుంది (40-66 అధ్యాయాలు)."[1]

### రాజు దేవునికి మొఱలిడుట (38:1-8)

**ప్రార్థన (38:1-3)**

> ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా ప్రవక్తయు ఆమోజు కుమారుడునైన యెషయా అతనియొద్దకు వచ్చి - నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్క బెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా అతడు తన ముఖమును గోడతట్టు త్రిప్పుకొని - యెహోవా, యథార్థ హృదయుడనై సత్యముతో నీ సన్నిధిని, నేనెట్లు నడచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో, కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను.

"ఆ దినములలో" (1 వచనం) హిజ్కియా కూడ నైతికంగా దిగజారిన స్థితికూడ ఒక అనారోగ్యానికి తార్కాణంగా ఉన్నది. బహుశ యిది 36 మరియు 37 అధ్యాయాల్లో చెప్పబడినవన్నీ దీనికంటె ఒక సంవత్సరం ముందు జరిగాయని చెప్పవచ్చు. "నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుము." సహజంగా మనం చావక ముందే అన్ని చక్కబెట్టుకోవాలని కోరుకుంటాం. ఆ రోజుల్లో బైబిలు సమయంలో యిలాంటి ఏర్పాట్లు చేసుకోవడం సహజం, మాటలతో కూడిన నిబంధన చేసుకోవడంలాంటిది.[2]

హిజ్కియా దేవునికి ప్రార్థన చేస్తూ యిలా అన్నాడు, "అతడు ... యెహోవా, యథార్థ హృదయుడనై సత్యముతో నీ సన్నిధిని, నేనెట్లు నడచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో, కృపతో జ్ఞాపకము చేసికొనుమని ... యెహోవాను ప్రార్థించెను" (2, 3 వచనాలు). మనం కూడ చావునెదుర్కొనే సమయంలో మనమంతా ఈ మాటలు చెబితే ఎంత అద్భుతంగా ఉంటుందో చెప్పండి. హిజ్కియా ఏదో తన నిర్దోషత్వాన్ని పాపం లేనితనాన్ని నిరూపించుకోవడానికి మాట్లాడడం లేదు (17 వచనం); కాని రాజులు మరియు వృత్తాంత గ్రంథాలు చెప్పినట్లు అతడు ఎంతో సత్య సంధితో మాట్లాడుచున్నాడో

దృఢపరుస్తున్నాడు. “హృదయపూర్తిగా” (*ubeleb shalem*) అంటే నమ్మకత కోల్పోని పరిస్థితియని అర్థం.

**జవాబు (38:4-6)**

> యెహోవా వాక్కు యెషయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. - నీవు తిరిగి హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము - నీ పితరుడైన దావీదునకు దేవుడైన యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా - నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; ఇంక పదిహేను సంవత్సరములు ఆయుష్యము నీకిచ్చెదను. మరియు ఈ పట్టణమును నేను కాపాడుచు నిన్నును ఈ పట్టణమును అష్షూరురాజు చేతిలో పడకుండ విడిపించెదను.

వాస్తవానికి హిజ్కియా ధీర్ఘకాలం బ్రతకాలనే కోరుకున్నాడు. ఇతనికి ఈ రోగం వచ్చినప్పుడు నలబై సంవత్సరాలు అతని వయస్సు. దేవుడుతని మోఱనాలకించి, ఈ విధంగా చెప్పమని యెషయాను పంపించాడు. “యెహోవా వాక్కు యెషయాకు ప్రత్యక్షమై యిలాగు సెలవిచ్చెను - నీవు తిరిగి హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము - నీ పితరుడైన దావీదునకు దేవుడైన యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా - నీవు కన్నీళ్లు విడచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను” (4, 5 వచనాలు). నీకు యింకా పదిహేను సంవత్సరాలున్నాయి జీవించడానికి అంటే నీవేమి చేస్తావు, ఏమి సాధిస్తావు, మోషే ప్రార్థించాడు “మాకు జ్ఞానహృదయమును కలుగునట్లుగా చేయుము మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము” (కీర్తనలు 90:12). పౌలు కూడ యిలా హెచ్చరిస్తున్నాడు, “దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానువలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి” (ఎఫెసీయులకు 5:15-17). ప్రభువు హిజ్కియాకు యిలా వాగ్దానం చేశాడు. అతడు మరియు యెరూషలేం ప్రస్తుతమున్న విపత్తునుండి విమోచింపబడతారని. ఆ పట్టణాన్ని కాపాడతానని వాగ్దానం చేశాడు (6 వచనం).

**దాన్ని ఋజువుపర్చే గుర్తు (38:7, 8)**

> యెహోవా తాను పలికిన మాట నెరవేర్చుననుటకు ఇది యెహోవావలన నీకు కలిగిన సూచన; ఆహాజు ఎండ గడియారముమీద సూర్యుని కాంతిచేత దిగిన నీడ మరల పదిమెట్లు ఎక్కజేసెదను. అప్పుడు సూర్యకాంతి దిగిన మెట్లలో అది పది మెట్లు మరల ఎక్కెను.

రెండవ రాజులు 20:8లో చూచినట్లయితే తనను స్వస్థపరుస్తానన్న వాగ్దానాన్ని స్పష్టం చేయడానికి ప్రభువు నుండి ఒక సూచనను హిజ్కియా అడిగాడు. యెషయా 38:7 ఈ విషయంలో ఒక సూచన యివ్వబడుతుందని చెప్పబడినప్పటికి అది 22వ వచనంలో మాత్రమే చూపించబడింది.

“ఆహాజు యొక్క మెట్లమార్గము,” యిది హిజ్కియా తండ్రి నిర్మించాడు. అది రాజ మందిరంలో యుంచబడింది దాన్ని హిజ్కియా చూడగలడు. “సూర్యుని కాంతి చేత దిగిన నీడ మరల పదిమెట్లు ఎక్కజేసెదను” (8 వచనం). ఈ అద్భుతము ఎలా చేయబడిందో అనేది మనకు చెప్పబడలేదు కాని ప్రవక్త ద్వారా తెలిపిన ప్రభువు యొక్క వాక్యమును అది

స్థిరపరిచింది. (ఇంకా ఎక్కువ సమాచారంకోసం 2 రాజులు 20:10, 11 చూడు.)

### రాజు యొక్క కృతజ్ఞతా కీర్తన (38:9–22)

యూదారాజైన హిజ్కియా రోగియై ఆరోగ్యము పొందిన తరువాత అతడు రచియించినది.
–నా దినముల మధ్యాహ్న కాలమందు నేను పాతాళ ద్వారామున పోవలసి వచ్చెను.
నా ఆయుశ్శేషము పోగొట్టుకొని యున్నాను.
యెహోవాను, సజీవుల దేశమున యెహోవాను చూడకపోవుదును.
మృతుల లోకనివాసినై ఇకను మనుష్యులను కానక పోవుదునని నేననుకొంటిని.
నా నివాసము పెరికివేయబడెను
గొఱ్ఱెలకాపరి గుడిసెవలె అది నాయొద్దనుండి ఎత్తికొని పోబడెను.
నేయువాడు తన పని చుట్టుకొనునట్లు నేను నా జీవము ముగించుచున్నాను
ఆయన నన్ను బద్దెనుండి కత్తిరించుచున్నాడు
ఒక దినములోగా నీవు నన్ను సమాప్తిచేయుచున్నావు.
ఉదయమగువరకు ఓర్చుకొంటిని
సింహము ఎముకలను విరచునట్లు
నొప్పిచేత నా యెముకలన్నియు విరువబడెను
ఒక దినములోగానే నీవు నన్ను సమాప్తిచేయుదువు
మంగలకత్తి పిట్టవలెను ఓ దెకొరుకువలెను నేను కిచకిచలాడితిని గువ్వవలె మూల్గితిని
ఉన్నతస్థలముతట్టు చూచి చూచి నా కన్నులు క్షీణించెను
నాకు శ్రమ కలిగెను; యెహోవా, నాకొరకు పూటబడి యుండుము.

అంత చిన్న ప్రాయంలో చావునెదుర్కోవడం ఎంత బాధాకరంగా ఉందో అన్న విషయాన్ని రాజు తెలుపుచున్నాడు (9 వచనం) మరియు "నా దినముల మధ్యాహ్న కాలమందు" (10 వచనం). 11 వచనం నుండి 14 వచనం వరకు జీవితం ఎంత క్షణభంగారమైందో పోలికలు ఉదాహరణతో చెప్పబడింది గొఱ్ఱెల కాపరి గుడిసెవలె నేతగాని బద్దెవలె, ఆకలిగొన్న సింహమువలె, మూల్గుచున్న గువ్వవలెవున్నది. కాపరి గుడిసె అనేది ఏదో తాత్కాలికంగా నిలిచే నివాసంలాంటిది. నేతగాని దంత (బద్దె) యిటు అటు ఎంతో చురుగ్గా కదులుతుంది. ఆకలిగొన్న సింహము ఎరను యిట్టే మ్రింగివేస్తుంది. మూల్గుచున్న గువ్వ[3] విచారం దుఃఖానికి సూచన. ఈ వివరణలు సూచనలు జీవితమనేది అనిత్యమైనవని తెల్పుచున్నాయి. "నాకు శ్రమ కలిగెను; యెహోవా, నాకొరకు పూటబడియుండుము" (14 వచనం) అని హిజ్కియా వ్రాస్తున్నాడు. ఘనుడైన యోబువలె, రాజు కూడ దేవుని తన ఏకైక నిరీక్షణ ఆధారంగా చేసుకున్నాడు.

నేనేమందును? ఆయన నాకు మాట ఇచ్చెను ఆయనే నెరవేర్చెను.
నాకు కలిగిన వ్యాకులమునుబట్టి
నా సంవత్సరములన్నియు నేను మెల్లగా నడచుకొందును.
ప్రభువా, వీటివలన మనుష్యులు జీవించుదురు
వీటివలననే నా ఆత్మ జీవించుచున్నది
నీవు నన్ను బాగుచేయుదువు నన్ను జీవింపజేయుదువు
మిక్కటమైన అయాసము నాకు నెమ్మది కలుగుటకు కారణమాయెను
నీ ప్రేమచేత నా ప్రాణమును నాశనమను గోతినుండి విడిపించితివి.

నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి.
పాతాళమున నీకు స్తుతి కలుగదు మృతి నీకు కృతజ్ఞతాస్తుతి చెల్లింపదు
సమాధిలోనికి దిగువారు నీ సత్యమును ఆశ్రయించరు.
సజీవులు, సజీవులే గదా నిన్ను స్తుతించుదురు
ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించుచున్నాను.
తండ్రులు కుమారులకు నీ సత్యమును తెలియజేతురు
యెహోవా నన్ను రక్షించువాడు
మన జీవితదినములన్నియు యెహోవా మందిరములో తంతివాద్యములు వాయింతుము.

దేవుని చిత్తం మీద తాను పూర్తిగా ఆధారపడవలసియున్నదని హిజ్కియా గ్రహించి యిలా అన్నాడు, "... ఆయనే నెరవేర్చెను ..." (15 వచనం). ప్రభువు తన విన్నపాన్ని ఆలకించి జవాబు అనుగ్రహించాడని రాజు గ్రహించాడు.

"వీటివలన మనుష్యులు జీవించుదురు" అని హిజ్కియా అన్నాడు (16 వచనం). వేటివలన? అంటే తాను ఈ మధ్య అనుభవించిన అనారోగ్యం అని అతడు భావిస్తున్నాడా? ఇక జీవితమంతటికి ఒకేఒక అనుభవం యిది అని అతని ఉద్దేశమా? తన జీవితంలో దేవుడు తన ఉద్దేశాన్ని నెరవేర్చియున్నాడా? నా రాజు వెనుదిరిగి మన్ననచేసుకుంటున్నాడా? దేవుని యొక్క పని మన జీవితాలద్వారా ఆయన కొనసాగిస్తున్నాడు అనునది మనమే గ్రహించగలం అన్న విషయం గురించి కొందరంటారు. ఔను యోసేపు విషయంలో అతనికి సంభవించిన ప్రతిభాయుత సంఘటనలను చివరకు మంచి కోసరమే దేవుడు చేసినాడు (ఆదికాండము 50:15-21).

"నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి" (17 వచనం) అంటున్నాడు హిజ్కియా. అంటే దేవుడు ఒక పశ్చాత్తాపుని పాపాలను పూర్తిగా మర్చిపోవుచున్నాడు. ఒకసారి దేవుడు యరోబామును గద్దిస్తూ నీవు నన్ను పూర్తిగా మర్చిపోయావు, నీ ముఖాన్ని త్రిప్పివేసుకున్నావు అంటూ గద్దించాడు (1 రాజులు 14:9). దీనికి సమానమైన మాటలే యెహెజ్కేలు 23:35లో యివ్వబడ్డాయి. "నీవు నన్ను మర్చిపోయావు" ఎప్పుడైతే దేవుడు మన పాపాలను తన వీపు వెనుకకు పడవేసియున్నాడో అప్పుడు ఆయన క్షమించడం మాత్రమేకాదు పూర్తిగా మర్చిపోయాడు కూడ.

"సమాధిలోనికి దిగువారు నీ సత్యమును ఆశ్రయించరు" (18 వచనం) అంటూ హిజ్కియా ప్రలాపించుచున్నారు. క్రైస్తవులముగా, మరణం తర్వాత కూడ యేసు క్రీస్తు పట్లవున్న మన నిరీక్షణ నిలిచియుందని అనుకుంటాము గతంలో క్రీస్తుకు ముందు మనం ఎరిగియున్న ఆ కొద్ది సత్యము పునరుత్థాన శక్తి ద్వారా పూర్తిగా అవగాహనగుచున్నది. వివరించనలవి కాని బహుమతి నిమిత్తమై దేవునికి స్తోత్రములు కలుగును గాక (2 కొరింథీయులకు 9:15 చూడు).

అతడు ఎంతో అద్భుతంగా తన కుమారులకు తిరిగి "సంప్రాప్తించిన" విషయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నాడు. "మన జీవిత దినములన్నియు యెహోవా మందిరములో తంతివాద్యములు వాయింతుము" (20 వచనం) అనగా బహిరంగముగా దేవుని ఆలయములో ప్రజలు ఆయనను ఆరాధించుట పునరుద్ధరించబడింది.

మరియు యెషయా - అంజూరపుపండ్ల ముద్ద తీసికొని ఆ పుండుకు కట్టవలెను, అప్పుడు

అతడు బాగుపడునని చెప్పెను. మరియు హిజ్కియా – నేను యెహోవా మందిరమునకు పోయెదననుటకు గురుతేమని యడిగియుండెను.

దేవునినుండి వచ్చిన స్వస్థతా వాగ్దానం కొన్ని షరతులతో కొనితెచ్చింది. హిజ్కియా కురుపుకు అంజూరపు పండ్లముద్ద కట్టడం చాలా మంచి మందుగా యెషయా సలహాయిచ్చాడు (2 రాజులు 20:7). హిజ్కియాకు 7వ వచనంలో యివ్వబడిన మందు 22వ వచనంలో యెషయా అడిగిన మనవికి తగిన సూచనగా ఉన్నది.

---

సూచనలు

[1]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 507. [2]ఆదికాండము 48; 49లోని యాకోబు ఉదహరణను చూడుము. [3]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 293.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ మరణ గండంలో ఉన్నప్పుడు ప్రార్థించుట ❖❖❖ (38 అధ్యాయం)

అతడు మరణించబోవుచున్నాడని హిజ్కియాకు తెల్పబడింది. ఈ అధ్యాయం యిలా ప్రారంభించబడుతుంది, "ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా ప్రవక్తయు ఆమోజు కుమారుడైన యెషయా అతనియొద్దకు వచ్చి – నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్క పెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా" (1 వచనం). ఎప్పుడైతే, మరణం తలుపుతట్టిందో వెంటనే ప్రార్థనకు పూనుకున్నాడు, రాజు పడకలో పడుకొని తన ముఖాన్ని గోడవైపు తిప్పి దేవుడు తప్ప మరేది తన మనసులో లేకుండ స్థిమితంగా యున్నాడు. అతనిలా ప్రార్థించాడు, "యెహోవా, యథార్థ హృదయుడనై సత్యముతో నీ సన్నిధిని, నేనెట్లు నడచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో, కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను" (3 వచనం).

ఈ పీడకల అనుభవం హిజ్కియా జీవితంలో ఒక ప్రశ్న తలెత్తింది: "నీవు నీ చావు గురించి ఎలా ప్రార్థిస్తావ్?" హిజ్కియా అనుభవాన్ని ఆధారం చేసుకొని ఈ ప్రశ్నకు జవాబిద్దాం.

*ఇంతకన్న కష్టమైన పరిస్థితుల్లో సైతం మనం దేవుని శక్తి కోసం ప్రార్థించాలి.* దేవుడు సర్వశక్తిమంతుడు కాబట్టి మనం ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులనెదుర్కొన్నా ఆయన దాన్ని ఎదుర్కొనగలడు. ఆయనకు అసాధ్యమైనదేదియు లేదు. ఎలాంటి అనారోగ్యమైనా ఆయన తీసి వేయగలడు. ఎలాంటి బాధనైనా యిట్టే తీసివేయగల సమర్థుడాయన. ఆతని పరిస్థితి గురించి చెప్పబడగానే అతడేమి చేయాలో అతనికి తెలుసు. వెంటనే దేవునికి ప్రార్థన చేశాడు, దేవుడే ఏమైన చేయగలడని పూర్తి నమ్మకం విశ్వాసం కనబర్చినాడు. ఈలాంటి విశ్వాసమే

మనకు కావలసియున్నది.

హిజ్కియా జీవితంలో యింతకన్నా భయంకరమైన ఉత్కంఠ వత్తిడి నెదుర్కొన్న సందర్భమరొకటిలేదు: అతడు తిరిగి స్వస్థతచెందిన తర్వాత అతడు వ్రాసిన కృతజ్ఞతా గీతంలో అతడు రాత్రంతా ఏడ్చినాను అని ప్రస్తావిస్తున్నాడు. అతడిలా అన్నాడు, "మంగలకత్తి పిట్ట వలెను ఓ దెకొరుకువలెను నేను కిచకిచలాడితిని గువ్వవలె మూల్గితిని ఉన్నతస్థలముతట్టు చూచి చూచి నా కన్నులు క్షీణించెను నాకు శ్రమ కలిగెను; యెహోవా, నాకొరకు పూటబడి యుండుము" (14 వచనం). ఇంత విచారకరమైన సందర్భంలో తన హృదయాన్ని దేవుని తట్టు తిప్పియున్నాడు, ఆయన శక్తియందు నిరీక్షిణ ఉంచాడు.

*దేవునియొక్క ప్రేమ కరుణా వాత్సల్యాన్నిబట్టి నమ్మికతో మనం ప్రార్థించాలి.* మనచుట్టూ పరిస్థితులు ఎంత భయంకరంగా ఉన్నా దేవుడు మంచివాడని తన పిల్లలను ఆయనెంతగానో ప్రేమిస్తున్నాడని మనకు బాగా తెలియును. పౌలు యిలా వ్రాస్తున్నాడు, "మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను" (రోమీయులకు 8:38, 39). మనమెంతటి చీకటి లోయలో సంచరిస్తున్నప్పటికి తన్ను నమ్ముకున్న తన సేవకునికి దేవుడు తన కృప ప్రేమలను తప్పక అనుగ్రహిస్తాడు.

*దేవుని చిత్తానికి అప్పగించుకొని ప్రార్థించవలెనని గుర్తుంచుకొనుము. తన సమస్తమును దేవుని చేతిలో పెట్టి మాత్రమే ప్రార్థించు.* అది ఆయన చిత్తానికనుగుణంగా అనుకూలంగా ఉండాలి. ఇంకా పదిహేను సంవత్సరాల జీవితాన్ని దేవుడు హిజ్కియాకు ప్రసాదించాడు. దీన్నిబట్టి హిజ్కియా తన ఆశీర్వాదాలను గుర్తుచేసుకుంటున్నప్పుడు అతనిలోనుండి ఒక మనోహర కృతజ్ఞతా గీతము ఎంతో మనోహరంగా పొంగి పొరలింది (10–20 వచనాలు).

కాని యేసు చేసిన మనవికి దేవుని చిత్తము అదేవిధంగా స్పందించలేదు. ఆ చీకటి రాత్రిలో మన రక్షకుడు కన్నీటితో ఎలుగెత్తి ఏడ్చినప్పుడు మొఱలిడినప్పుడు (హెబ్రీయులకు 5:7) దేవుడాయనను విమోచించవలసియున్నది. కాని దేవుడు లేదు అని చెప్పవలసివచ్చింది, కాని ఆ శ్రమ శిక్షను భరించడానికి ఆయన తన శక్తిననుగ్రహించాడు. అతనిలా ప్రార్థించాడు, "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము" (మత్తయి 26:39బి). ఆ రోజున తండ్రి ఆయన ప్రార్థనలకు ఔను సరే అని చెప్పియుండినట్లయితే, ఆయన మనం రక్షణార్థమై చేసుకుంటున్న విన్నపాలకు కాదు (లేదు) అని చెప్పియుండవలసివచ్చింది.

దేవుడు కొన్నిసార్లు మన ప్రార్థనలకు కుదరదు (కాదు) అని కూడ జవాబిస్తుంటాడు, అలా ఎందుకు చేస్తున్నాడంటే, కేవలం ఆయన యొక్క అపారమైన చిత్తాననుసరించి, ఈ సత్యాన్ని మనం ఎరిగియుండవలెను. ఎప్పుడైతే మనం దేవుని చిత్తానికి మనలను మనం పట్టించుకుంటామో అప్పుడే మనకు ఏది శ్రేష్ఠమైందో దానితోపాటు ప్రతి మంచి సంప్రాప్తిస్తుంది అని తెలుసుకోవాలి. ఇప్పుడు కాలం గడిచే కొలది కొద్ది కొద్దిగా అర్థంచేసుకోగలం, అలా అనుభవంలోనికి మనం వస్తున్న కొలది పూర్తిగా అర్థం చేసుకోగలం. తర్వాత మనమెంత నమ్మకంతో ప్రార్థిస్తూ దేవుడు తన చిత్తాన్ని మనపట్ల తప్పక జరిగిస్తాడని నమ్ముతాం. ఇక అంతకంటె ఈ గొప్ప విషయం మన జీవితంలో ఉండనేవుండదు, అది దైవ చిత్తానుసారమైన కార్యం.

*ఎంతో భయంకర పరిస్థితుల్లో సైతం దేవుడు మనకు చేసిన దాన్ని బట్టి ఆయనను స్తుతిస్తూ ప్రార్థించవలెను.* మనం నిజంగా దాని గూర్చి ఆలోచించినట్లయితే, దేవుడు లెక్కలేనన్నిసార్లు మనపట్ల తన కృపను కనబర్చినాడో గుర్తించగలం. "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి; ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" (1 థెస్సలొనీకయులకు 5:18) అంటున్నాడు పౌలు. మన మనవులు అవి చిన్నవైనను పెద్దవైనను మనం దేవునిపట్ల ఎంతో కృతజ్ఞతా భావంతో చేయవలెను. పౌలు యిలా అంటున్నాడు, "దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచే కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:6, 7).

హిజ్కియా జీవితంలో అతడు మర్చిపోని సంఘటన ఏమనగా అతడు మరణభయంలో చేసిన ప్రార్థనయే. ఒక వేళ మనకు చావు దగ్గరకొచ్చింది. అంటే అంతకంటె భయానకమైన విషయం మనకేదైనా ఉంటుందంటారా చెప్పండి. బహుశ మనకున్న విశ్వాసాన్నంతా కూడ గట్టుకొని దేవునికి ప్రార్థించే సమయం అదేననుకుంటాం. ఆయన చిత్తానికి అప్పగించుకొని ప్రార్థించే సమయం అదే. మనం అలా చేసినప్పుడు జీవితంలో చీకటి రాత్రిలో వెలుగులు చూసిన అనుభవం ఎలావుంటుందో అలా ఉంటుంది.

### ❖❖❖ "నా పాపములన్నియు నీ వీపు వెనుక పారవేసియున్నావు" ❖❖❖

హిజ్కియా రోగిష్ఠి అయినాడు మరియు అతడు మరణమవుతాడని యెషయా చెప్పవలసివచ్చింది. అయినప్పటికి అతడు ప్రార్థించాడు. దేవుడు అతని విన్నపాన్ని ఆలకించి మరో పదిహేను సంవత్సరాలు జీవితాన్ని ప్రసాదించాడు (యెషయా 38:1-5). దాని తార్వత రాజు ఒక స్తుతిగీతాన్ని వ్రాశాడు (38:15-20). తనను దేవుడు గుర్తుచేసుకున్నందుకు దేవునికి వందనములు చెల్లించాడు, "... నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి" (38:17).

ఒకవేళ దేవుడు మనకు పదిహేను సంవత్సరాలు జీవాన్ని ప్రసాదిస్తే ప్రసాదించవచ్చు లేదా ప్రసాదించలేకపోవచ్చు. కాని మనం నమ్మకమైన క్రైస్తవులముగా జీవిస్తున్నట్లయితే ఆయన మన పాపాలను తన వీపు వెనుక పారవేస్తాడు. పరిశుద్ధుడు, నీతిమంతుడైన దేవుడు పాపాన్ని చూచిచూడనట్లు వదలిపెట్టలేడు అందుచేత మన పాపాలను తీసివేసే మార్గాన్ని ఏర్పాటు చేశాడు, "మనము తన ఎదుట పరిశుద్ధులమును నిర్దోషులమునైయుండవలెనని" కోరియున్నాడు (ఎఫెసీయులకు 1:4). "పాపమును తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెను" అంటు క్రీస్తును గూర్చి యోహాను వ్రాస్తున్నాడు (1 యోహాను 3:5).

మన పాపాలు పరిహరింపబడడానికి మనం "శభవార్తను" అంగీకరించాలి. ఎందుచేతనంటే అది రక్షణ కలుగజేయుటకు దేవుని శక్తియైయున్నది కాబట్టి (రోమీయులకు 1:16). పౌలు "సువార్త" అనే దాన్ని నిర్వహిస్తూ అది దేవుని సందేశంగా తెలుపుచున్నాడు, "అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనము ప్రకారము మూడవదినమున లేపబడెను" (1 కొరింథీయులకు 15:3, 4). ఇలాంటి

సందేశాన్ని మనం ఎలా విధేయతతో ఒప్పుకోవాలి?

మొదటిగా దాన్ని మనం వినాలి (రోమీయులకు 10:14–17) అని పేతురు అంటున్నాడు, "సువార్త వాక్యము విని విశ్వసించులాగున" (అపొస్తలుల కార్యములు 15:7). యేసు ప్రభువు కూడ యిలా అంటున్నాడు, "మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి" (మార్కు 1:15బి).

బైబిలంతటిలో మనం గమనించినట్లయితే బోధకులు, ప్రవక్తలు మారుమనస్సు పొందవలనని ప్రజలకు బోధిస్తు వచ్చారు. యేసు ప్రభువు కూడ "మీరు మారుమనస్సు పొందవలెనని ప్రజలకు బోధిస్తూ వచ్చారు." యేసు ప్రభువు కూడ "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు" (లూకా 13:3). మారుమనస్సు అనగా పాప జీవితాన్ని వదలి దేవునివైపుకు తిరుగుట (అపొస్తలుల కార్యములు 26:20 చూడు) అని అర్థం.

మనమెప్పుడైతే, క్రీస్తు మన పాపములనిమిత్తం చనిపోయాడు తిరిగి పునరుత్థానుడైనాడు అంటూ మన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమీయులకు 10:9, 10). యేసు ప్రభువు కూడ యిలా చెప్పినాడు, "మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును" (మత్తయి 10:32).

ఇవన్నీ మనం చేసినప్పుడే మనం మన పాపాలు కడిగివేయబడుటకు సిద్ధంగావున్నట్లు. ఇది జరగడానికి మనం బాప్తిస్మం తీసుకోవాలి, అంటే అది నీటిలో ముంచుడు బాప్తిస్మం (అపొస్తలుల కార్యములు 2:38; 22:16). బాప్తిస్మం ద్వారా మనం క్రీస్తుతో సమాధిచేయబడి తిరిగి లేస్తున్నామని (కొలొస్సయులకు 2:12). ఆ విధంగా మనం హిజ్కియాతో కలిసి యిలా చెప్పగలం "నీవు నీ వీపు వెనుక నా పాపములు పారవేసియున్నావు" అని "పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచియున్నాడు" (కీర్తనలు 103:12).